విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల గురువారం 19 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వేల : 2.00

# తెలంగాణ ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ



**మన వార్త** రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ–2024ను ఇటీవలే ప్రకటించింది. ఈ మేరకు బుధవారం మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంస్ఎంఈ పాలసీ–2024ను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటిస్తామని సీఎం ఇప్పటికే చాలా సందర్భాల్లో వెల్లడించారు. ప్రపంచ దేశాలకు ధీటుగా పారిశ్రామిక ప్రగతిని సాధించేందుకు రాష్ట్రంలోనూ పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలో ఆర్థిక వృద్ధిలో ముందంజలో ఉన్న అమెరికా, చైనా లాంటి అగ్ర దేశాలకు ధీటుగా తెలంగాణ నూతన పరిశ్రామిక విధానానికి తీసుకురానున్నట్లుగా సీఎం రేవంత్ గతంలో అన్నారు. ఎంఎస్ఎంఈ పాలసీ–2024లో భాగంగా ప్రభుత్తం మొత్తం ఆరు విధానాలను అందుబాటులోకి తీసుకురానుంది. పారిశ్రామిక అభివృద్ధికి ఎంఎస్ఎంఈ పాలసీ, ఎగుమతి విధానం, కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ లను సీఎం ఇప్పటికే ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో ఇవాళ నూతన ఎంఎస్ఎంఈ పాలసీ–2024ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.

## డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు



**శంకరపట్నం,సెప్టెంబర్ 18 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** నేటి సమాజంలో విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటి బారిన పడకుండా తమ తల్లిదండ్రులు కలలుగన్న ఆశయాలను నెరవేర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని కేశవపట్నం ఏఎస్ఐ సుధాకర్ అన్నారు. శంకరపట్నం మండలం కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాదకద్రవ్యాలు,సైబర్ క్రైమ్ మరియు ఫోక్సో చట్టం గురించి విద్యార్థినీ విద్యార్థులకు ఏఎస్ఐ సుధాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే విద్యార్థులు గంజాయి పదార్థాలకు అలవాటు పడకుండా మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని మీ తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రామానంద్ తీర్థ, హెడ్ కానిస్టేబుల్ లు లతీఫ్, మల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి చేప




**మన వార్త** కొత్త గూడెం జిల్లో ఓ అవినీతి చేప ఏసీబీ వలలో చిక్కింది. బుధవారం డ్రిప్ ఇరిగేషన్ కు పర్మిషన్ కోసం లంచం తీసుకుంటూ కొత్తగూడెం జిల్లా హార్టికల్చర్ అధికారి ఏసీబీకి పట్టుబడ్డారు. పక్కా సమాచారంతో కొత్తగూడెం కలెక్టరేట్ లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు హార్టికల్చర్ ఆఫీసర్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బుధవారం కొత్తగూడెం కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో జిల్లా హార్టికల్చర్ఆఫీసర్ సూర్య నారాయణ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. డ్రిప్ ఇరిగేషన్ పర్మిషన్ కోసం లంచం డిమాండ్ చేసిన సూర్యనారాయణ.. బాధితుడిని నుంచి రూ. 1.14 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణను అదుపులోకి తీసుకొని ఏసీబీ డిఎస్పీ వై. రమేష్ దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్



**మన వార్త** కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. 8 మంది సభ్యులతో కమిటీ..కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది.

# ఒకే వేదికపైకి రానున్న సీఎం రేవంత్, మాజీ మంత్రి కేటీఆర్




**మన వార్త** తెలంగాణ తొలిసారిగా సీఎం రేవంత్, మాజీ మంత్రి కేటీఆర్ ఒకే వేదికపైకి రానున్నారు. త్వరలోనే ఓ కార్యక్రమంలో ఇద్దరూ వేదిక పంచుకోనున్నారు. ఇక వివరాల్లోకి వెళ్తే సెప్టెంబర్ 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారం సంస్మరణ సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సీపీఎం నేతలు సీఎం రేవంత్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఈ సభకు ఆహ్వానించారు. దీంతో ఈ కార్యక్రమానికి ఈ ఇద్దరు నేతలు కూడా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో రేవంత్, కేటీఆర్ మీటింగ్ ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఇద్దరూ ఈ సభకు వస్తే వేదికపై ఎలాంటి సీన్లు కనిపిస్తాయనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఇల్లందలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం




**మన వార్త** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లందలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ద్వారా లబ్ధిపొందిన మహిళా మొబైల్ టిఫిన్స్ సెంటర్‌ను కేఆర్ నాగరాజు ప్రారభించారు. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట టీపీపీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండలాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ తదితరులున్నారు. పర్వతగిరి మండలం మాల్యాతండా (పంచరాయితండా)కు చెందిన బానోత్ వినోద్ కుమాం సౌత్ ఏషియన్ అథ్లెంటిక్ ఛాంపియన్ షిప్ (జూ) పోటీల్లో సిల్వర్?పథకం సాధించాడు. ఇందుకుగానూ వినోద్?ను ఎమ్మెల్యే నాగరాజు సన్మానించి, అభినందించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# పెట్టుబడులకు తెలంగాణ బెస్ట్




మన వార్త కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి. చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాలని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు. తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వరిశ్రమల కోనవే యంంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో వరిశ్రమలకు ఉవయోగవడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా సీఎం రేవంత్ రెడ్డి చేస్తామ న్నారు.

## సుజాతనగర్ మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ పునర్ధించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 18 (మన వార్త ప్రతినిధి )**
గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వం మండల కేంద్రంలో ఎంతో ఆర్భాటంగా సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసింది. ఈ తరుణంలో గత సంవత్సర కాలంగా సెంటర్ లైటింగ్ వెలగడం లేదు. సుజాతనగర్ మండల కేంద్రం జాతీయ రహదారి కావడం వలన నిత్యం రద్దీగా ఉండి జనసంచారం, భారీ వాహనాలు, పాదచారులకు వాహనదారులకు మండల కేంద్రం కారు చీకటిగా ఉండటం వలన రోడ్డు ప్రమాణాలు జరుగుతున్నాయి. ఇట్టి విషయమై సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు.కావున మా యందు దయ ఉంచి సుజాతనగర్ మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ పునరుద్ధరించాలని సుజాతనగర్ ప్రజలు కోరుకుంటున్నారు

## గణపతి లడ్డు ప్రజలకు పంపిణీ చేసిన బుక్కశ్రీనివాస్



**గజ్వేల్ సెప్టెంబర్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ భరత్ నగర్ సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో గణపతి లడ్డు 160000 రూపాయలకు కైవసం చేసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త బుక్క శ్రీనివాస్ మంగళవారం ఆ లడ్డు ప్రసాదాన్ని కాలనీలో అందరికీ ఉచితంగా పంచి భక్తిని చాటుకున్నారు అలాగే చిన్న లడ్డు కైవసం చేసుకున్న స్థానిక కౌన్సిలర్ శిరీష రాజు కూడా భక్తులకు లడ్డు ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ భరత్ నగర్ లో సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా లడ్డు వేలంలో తీసుకున్న బుక్క శ్రీనివాస్ మరియు గుంటుకు రాజు గణపతి అనుగ్రహం అందరి పై ఉండాలని అందరికీ ఉచితంగా లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.

## మృతిచెందినవిద్యార్థికుటుంబానికి అండగా ఉంటాం



**-క్షతగాత్రులకు మెరుగైన వైద్య అందించండి....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 18( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మరింత కఠిన చట్టాలు తేవాలి-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్వంచ: ములకలపల్లి మండలం, సీతారాంపురం గ్రామా వద్ద విద్యార్థులను తీసుకొని వెళ్తున ఆటోను మద్యం సేవించి కారు నడుపుతూ డీ కోటగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక్క విద్యార్థి మృతి చెందగా, ఆటో డ్రైవర్ తో సహా 4 విద్యార్థులు గాయపడ్డారు. ప్రమాద విషయం తెలుసుకున్న కొత్తగూడెంశాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి, డి సి హెచ్ ఎస్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్, సీఐ వినయ్ కుమార్ లను అడిగి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన విద్యార్థి ఈశ్వర్ కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉ ంటామని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అవుతున వారి పై మరింత కఠిన చట్టాలు అమలు చేయాలని కోరారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతరాములు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, మైనారిటీ రాష్ట్ర నాయకులు నయం ఖురేషి, సీపీఐ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఎస్సైని సన్మానించిన ఆల్ ఇండియా డా. బి.ఆర్ అంబేద్కర్ సంఘం సభ్యులు




**సైదాపూర్ సెప్టెంబర్ 18(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
ఇటీవల సైదాపూర్ పోలీసుస్టేషన్ కు బదిలీ పై వచ్చిన ఎస్సై సిహెచ్.తిరుపతి ని సైదాపూర్ ఆల్ ఇండియా డా!! బి.ఆర్. అంబేద్కర్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు . ఈ కార్యక్రమంలో గొల్లపల్లి కనకయ్య, మారుపాక తిరుపతి, అందే వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ సభ్యులు బోనగిరి అనిల్, వేముల సురేష్, బొడిగే ఆనంద్, పొడిశెట్టి కొమరయ్య, గాదపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 76వ వార్షికోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి సిపిఐ నాయకులు



**గజ్వేల్ సెప్టెంబర్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సి పి ఐ పార్టీ రాష్ట్ర నాయకుడు దయానంద రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ మాట్లాడుతూగజ్వేల్ పట్టణంలో ఈ నెల 20వ తేదీన కోలాభిరామ్ ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైనటువంటి అమరవీరులకు నివాళులు అర్పించే కార్యక్రమానికి సిపిఐ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజేశం, శ్రీనివాస్, నరసింహారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 18 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం భద్రాచలంలో వినాయక నిమజ్జనం చేసి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో సుజాతనగర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన కొంతమంది గాయపడగా వారిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి, కొందరిని విద్యానగర్ లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు బానోత్ కోటేష్ నాయక్ అందించిన సమాచారం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ప్రమాదంలో గాయపడ్డ బద్దూ, పరశురామ్, మురళి కృష్ణ, అఖిల్, వీరన్న బాధితులను పరామర్శించారు. బాధితులను అన్ని విధాల అండగ ఉంటామని వారికి మెరుగైన చికిత్స అందిచాలని డాక్టర్ లకు సూచించారు. దైవ కార్యక్రమాల వేళ ఇలా ప్రమాదం జరగడం దురదృష్టకరమని నిమర్జన వేళ భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

## అంతర్జాతీయ వేదురు దినోత్సవ వేడుకలలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 18( మన వార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ మేదర బస్తి 21 వ వార్డు మేదర సంఘం కార్యాలయం నందు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ భాష ఆధ్వర్యంలో అంతర్జాతీయ వెదురు దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా షాబీర్ పాషా గారు మాట్లాడుతూ 21 వ వార్డు మేదర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వెదురు దినోత్సవ వేడుకలో రకరకాల వెదురుతో తయారుచేసిన వస్తువులను చూసి ఆనందం వ్యక్తం చేశారు ఒక వెదురుతో ఇన్ని రకాల వస్తువులను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్నిస్తుందనీ అలాగే పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న ప్లాస్టిక్ తో తయారు చేసిన వాటి నుండి వీలైనంత తొందరగా మనం బయటపడాలని అలాగే వెదురు తో తయారుచేసిన బుట్టలను మరియు చేతి సంచులను వస్తువులను మనం వాడుకోవాలని సందర్భంగా తెలియజేశారు యొక్క కార్యక్రమంలో మన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా మేధర సంఘం జిల్లా అధ్యక్షుడు పోతు పురుషోత్తం, మెదర సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ అలాగే సిపిఐ నాయకులు మాచర్ల శ్రీనివాస్ ,18 వ వార్డు కౌన్సిలర్ పాలోజు సత్యనారాయణ చారి , మాజీ వార్డ్ కౌన్సిలర్ యూసుబ్ కొండలరావు పందిల్ల రాజయ్య పిట్టల వెంకటయ్య కనకయ్య లక్ష్మి వలిపి రెడ్డి వెంకటేశ్వర్లు వార్డు ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హత్యకు కుట్ర పన్నుతున్న బిజెపి



**-బిజెపి నేత తర్వందర్ సింగ్ వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం...**

**-హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, అమీత్ షా...**

**గజ్వేల్ సెప్టెంబర్ 18(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబం నుండి వచ్చిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హత్యకు బిజెపి కుట్ర పన్నుతోందని, ఇందుకు ఆ పార్టీ నేత తన్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు నిదర్శనమని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రా%శీ%లు గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ పిలుపు మేరకు బుధవారం గజ్వేల్ లో బిజెపి నేత తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంతో ఎలాంటి సంబంధంలేని బిజెపి కేవలం అధికారకాంక్షతో ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విడగొడుతూ విచ్ఛిన్నకర శక్తిగా మారిందని విమర్శించారు. ముఖ్యంగా గత పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టినప్పటికీ ప్రధాని మోడీకి పూర్తిస్థాయిలో మెజార్టీ ఇవ్వలేదని, అయినప్పటికీ పద్ధతి మార్చుకోకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ విమర్శించే ప్రతిపక్ష పార్టీల నేతలపై ఈడి, సిబిఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తూ అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను ఎవరు ఏమి చేయలేరని, సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఆ పార్టీ ఉంటుందని అన్నారు. అలాగే ప్రధాన మంత్రి పదవిని అంది వచ్చినప్పటికీ తృణప్రాయంగా వదిలిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదని ఆక్షేపించారు. కాగా బిజెపి పాలిత రాష్ట్రాలలో అవినీతి అక్రమాలు వెలుగు చూస్తున్నప్పటికీ పట్టించుకోకుండా, అడిగినన్ని నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ప్రకృతి కనికరించక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రధాని మోడీ శీతకన్ను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో బిజెపి, టీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై చీకటి ఒప్పందాలతో ముందుకెళ్తూ కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని, వారి కలలు కల్లలుగా నిలిచిపోక తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, తజిముల్ మస్జీద్ కమిటీ అధ్యక్షులు మతిన్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నక్క రేగొండ గౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, అక్కారం యాదగిరి, రామాగౌడ్ నాయకులు జహీర్, గుంటుకు శీను, ఇక్బాల్ ,కొండల్ రెడ్డి, సత్యం, శివులు, దప్పు గణేష్, బాలు, బాలా గౌడ్,సబ్బని నరేష్, గాజుల శ్రీను, ప్రవీణ్ సెట్ తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన సైదాపూర్ మండలం మోడల్ స్కూల్ ఆటస్థలం....



**సైదాపూర్ సెప్టెంబర్ 18 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
బడి గుడి లాంటిది అని మనం పాఠశాల గోడలపై చూసే ఉంటాం... అలాంటి గుడి లాంటి బడిని వైన్స్ షాప్ గా మారుస్తున్నారు మందుబాబులు. తాగి తూగడానికి ఏకంగా పాఠశాలనే తమ అడ్డాగా మార్చుకున్నారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమవారం మోడల్ స్కూల్ లో ఈ పరిస్థితి నెలకొంది. వైన్స్ షాప్ లో మద్యం కొనుక్కొని మరి ఈ స్కూల్ లో మందు తాగి, సీసాలను అక్కడే విసిరేస్తున్నారు. మరికొంత మంది మందుబాబులు మాత్రం సీసాలను పగలగొడుతూ విచక్షణ రహితంగా ప్రవరిస్తున్నారు. పాఠశాల ఆవరణలో ఎక్కడ చూసిన బీరు సీసాలు, పగిలిన మద్యం సీసాలు తారస పడుతున్నాయి. దీంతో విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు తాము ఆడుకునే స్థలం లో మద్యం బాటిళ్ళు ఉండడం తో తమకు ఇబ్బంది కలుగుతుందంటూ తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకువాలంటూ విద్యార్థులు, విద్యార్తుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని, పాఠశాల లో ఇలాంటి అసాంఘిక చర్యలకు చరమ గీతం పాడకపోతే, విద్యార్థుల భవిష్యత్తు కు అఘోమ్యాకరంగా మారే అవకాశం ఉంది. మండల కేంద్రంలో ఉన్న పాఠశాల పరిస్థితి ఇలా ఉందంటే గ్రామాల్లో ఉండే పాఠశాలల పరిస్థితిల పై మనం చర్చించుకోవాల్సిన అవసరం లేదు.

## ప్రభుత్వ విప్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకట్ స్వామి..



**వేములవాడ, సెప్టెంబర్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకట్ స్వామి సాగారం వెంకటస్వామి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ది తెరిచిన పుస్తకమని చందుర్తి జెడ్పిటిసి గా ఎంపీపీగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్ గా ఇకముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస పుట్టినరోజు సందర్భంగా యాచకులకు దుప్పట్లు పంపిణీ..



**వేములవాడ, సెప్టెంబర్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో గుడి ముందు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఆది శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా యోచకులకు 100 దుప్పట్లు పంచి పెట్టడం జరిగినది అలాగే గుడి ముందు కేక్ కట్ చేసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండగల జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి రాష్ట్ర కార్యదర్శి పాత అసత్య లక్ష్మీ , నాగుల శ్రీధర్ గౌడ్, దాడి మల్లేశం ,రాకేష్, అంబాటి చందు ,అడ్లగట్ట వనిత, గడ్డం రేణుక ,శారద ,దేవేంద్ర శ్రీనాథ్ ,వెంకన్న, తదితరులు నాయకులు ఉన్నారు.

## జన్మదిన సందర్భంగా కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే



**వేములవాడ, సెప్టెంబర్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొనే ముందు కోడె మొక్కు చెల్లించుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.విప్ దంపతులకు కళ్యాణమండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు.ఆలయ ఈఓ వినోద్ రెడ్డి శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వీరి వెంట ఏ ఈ ఓ బి.శ్రీనివాస్, జి.రమేష్ బాబు ,పర్యవేక్షకులు తిరుపతి రావు ఉన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి జన్మ దిన సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం ఘనసన్మానం ,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మ దిన సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ఏ ఈ ఓ లు బి.శ్రీనివాస్, జి .రమేష్ బాబు లు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు.

## ట్రాన్స్ ఫార్మర్లు బంద్ చేస్తున్న ఆకతాయిలు



**-సమాచారం లేకపోతే ప్రమాదాలు జరుగుతాయి...**
**-పోలీసులకు ఫిర్యాదు చేయనున్న అధికారులు..**
**శంకరపట్నం,సెప్టెంబర్ 18(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
గత పక్షం రోజులుగా ఎండలు దంచి కొడుతుండడంతో పొలాలు ఎండుతున్నాయి.నిరంతర విద్యుత్ సరఫరా ఉన్నా వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం వెనక గల ఏజీయల్ డి టి ఆర్, ఎస్ ఎస్ 24, 38 వ్యవసాయ బావులకు మంగళవారం రాత్రి నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.కాగా కొందరు రైతులు సంబంధిత లైన్మెన్, జెఎల్ఎం లకు సమాచారం ఇచ్చారు.వెంటనే జేఎల్ఎం ఆదిబాబు ట్రాన్స్ఫార్మర్ల వద్దకు చేరుకుని పరిశీలించారు.రెండు ట్రాన్స్ఫార్మర్లు ఆఫ్ చేసి,ఆన్ ఆఫ్ హ్యాండిల్ వద్ద చెట్ల కొమ్మలు చెక్కిపెట్టి ఉండడంతో నివ్వెర పోయారు. మరమ్మతుల విషయమై తమకేమీ సమాచారం లేదని, ట్రాన్స్ఫార్మర్లను ఆఫ్ చేయడంలో మతలబుపై ఆరా తీశారు.మంగళవారం రాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా రైతులు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో లైన్మెన్ శ్రీనివాస్ అనుమతితో ఎల్సి తీసుకొని ట్రాన్స్ఫార్మర్లు ఆన్ చేసి విద్యుత్ సరఫరా అందించారు.గతంలోను ఇక్కడ గత రెండు నెలలలో ఇలాంటి సందర్భాలు జరిగాయని,మరమ్మతుల కోసం తమకు సమాచారం అందించిన వెంటనే హాజరవుతామని తెలిపారు. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ట్రాన్స్ఫార్మర్ బంద్ చేస్తే ప్రమాదాలు చోటు చేసుకుంటాయని హెచ్చరించారు.ఎలాంటి సమాచారం,అనుమతులు లేకపోవడంతో ఆకతాయిల పనేనని గుర్తించారు.శాఖా పరంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నామని,డి టి ఆర్ పరిధిలోని రైతులు సహకరించాలని కోరారు. రైతులు మార్క సత్తయ్య,

## గ్రామపంచాయతీలలో ఓటర్ల జాబితా ప్రచురణ



**-అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**
**హనుమకొండ సెప్టెంబర్ 18(మన వార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీల వార్డుల వారిగా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పన పై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ నోటిఫికేషన్ జారీ చేసిన క్రమంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం మండల స్థాయిలో కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏవైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులుసహకరించాలన్నారు. ఈ సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నోటిఫికేషన్, ప్రచురణ, అభ్యంతరముల తెలియజేసారు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు రాజకీయ పార్టీ నాయకులు, రాజకీయ విశ్లే షకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**-మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ డాక్టర్ కడియం కావ్య కె ఆర్ నాగరాజు**
**హన్మకొండ సెప్టెంబర్ 18(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హన్మకొండలోని శ్రీభద్రకాళి అమ్మవారిని బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి పొన్నం ప్రభాకర్ కలసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, మహదాశీర్వచనం అందజేశారు.వారి వెంట ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి,కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీలు కొండా మురళీధర్ రావు, పుల్లా పద్మావతి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ తదితర నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య నగర్ కాలనీలో మహా గణపతి లడ్డును దక్కించుకున్న స్వామి దంపతులు



**మేడిపల్లి, సెప్టెంబర్ 18, మన వార్త**
బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మల్లయ్య నగర్ కాలనీలో మహా గణపతి లడ్డూ అడపా స్వామి దంపతులు పోటా పోటి పాటలో అత్యధికంగా 3,56,999 వేలకు దక్కించుకున్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులు నియమ నిష్ఠ,వేద మంత్రాలతో పూజలు అందుకున్న లంబోదరునికి సోమవారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుని లడ్డు వేలం పాటలో పోటా పోటీలతో అడప స్వామి దంపతులు దక్కించుకున్నారు. కాలనీ వాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణనాథుని నవరాత్రి ఉత్సవాలు లడ్డూ వేలం దినదినం కొత్త కొత్త ఆలోచనలతో చిన్న పిల్లల ఆట పాటలతో...మహిళల కోలాటం తో...యువకుల సందడితో... మహా అన్న ప్రసాదంతో కాలనీ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధ లతో ఉట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.రంగురంగుల అలంకరణలతో ఊరేగింపు నిర్వహించి కమిటీ ఆధ్వర్యంలో అనేక మంది కాలనీ సభ్యులతో కలిసి ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. సహకరించిన వారందరికీ కమిటి సభ్యులు పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మర్రిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**కోనరావుపేట,సెప్టెంబర్ 18 (మన వార్త ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయ ఆవరణం, తరగతి గదులు, సరుకులు నిలువ చేసే గది, కిచెన్, స్టోర్ రూం, తదితర వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా అనిహా అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయం, తరగతులు ఎలా బోధిస్తున్నారు అనే వివరాలను ఆరా తీశారు.. అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా పాఠాలు బోధించాలని ఆదేశించారు.ఇక్కడ జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, ప్రిన్సిపాల్ ఆర్ ఎస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఏకలవ్య స్కూల్స్ ను సందర్శించనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**-11 గంటలకు కోనరావుపేట మరిమడ్ల కు...**
**కొనరావుపేట,సెప్టెంబర్ 18 (మన వార్తా ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సందర్శించనున్నారు. దేశవ్యాప్తంగా ఎంపీలు, మంత్రులంతా తమ తమ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం మరిమడ్లలో ఉదయం 11 గంటలకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించనున్నారు. ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా బోధనతోపాటు విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులతో మాట్లాడనున్నారు. దీంతోపాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, కల్పించాల్సిన సౌకర్యాలపైనా ఆరా తీయనున్నారు. బోధనలో, సౌకర్యాల కల్పనలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను అగ్రభాగాన నిలపాలనే సంకల్పంతోనే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగానున్న ఏకలవ్య మోడల్ స్కూల్స్ ను సందర్శించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రాక ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఎంఎస్ఎంఈలకు ఊతమిచ్చేలా సర్కార్ పాలసీ



**-మానకొండూర్ శాసనసభ్యులు: డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**
**శంకరపట్నం,సెప్టెంబర్ 18(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విధానం ఆ పరిశ్రమల ఆర్థిక పరిపుష్టికి ఊతమిచ్చేలా ఉందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. పారిశ్రామికరంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశంలో, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమల శాఖ ద్వారా నూతన పాలసీని రూపొందించడం, దాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. ఈ నూతన పాలసీ ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు బలోపేతమవు తుందని,తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంతకాలం సమస్యలను ఎదుర్కొంటున్న ఎంఎస్ఎంఈలు ఈ పాలసీతో ఆర్థికంగా నిలదొక్కుకోగలుగు తాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు పారిశ్రామికవాడల్లో ఎంఎస్ఎంఈలకు స్థలాలను కేటాయిస్తే,ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆయా స్థలాలను గవర్నమెంట్ నుంచి కొనాల్సి వచ్చేదని, ఫలితంగా పెట్టుబడి మొత్తంలో ఎక్కువ డబ్బు స్థలం కొనుగోలుకు ఖర్చు చేయాల్సి వచ్చేదని, దీంతో పరిశ్రమ ఏర్పాటుకు మరింత అప్పులు చేయాల్సి రావడం వారికి భారంగా మారేదని,అయితే ఇప్పుడు నూతన పాలసీతో చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలనుకున్న వారు స్థలాన్ని కొనాల్సిన అవసరం ఉండదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఏకంగా 33 ఏళ్ల వరకు లీజుకు తీసుకునే వెసులుబాటును ఈ పాలసీ కల్పిస్తుందని, దీంతో పారిశ్రామికవేత్తలపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు స్థాపించ బోయే పరిశ్రమల కోసం పక్కా భవనాలు కూడా లీజు పద్ధతి లో ఇస్తారని, ఈ భవనాలను కూడా పరిశ్రమలకు అనువు గా ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తారని ఆయన వివరించారు. నిర్ణీత గడువులోగా పరిశ్రమను స్థాపించకుంటే లీజుకిచ్చిన భూమిని, భవనాలను వెనక్కి తీసుకుంటారని ఆయన తెలిపారు.ఈ నూతన విధానం తో రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు.

## బిజెపి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుంది...



**-పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్..**
**-మోడీ దిష్టిబొమ్మ దహనం.**
**శంకరపట్నం సెప్టెంబర్ 18 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
దేశం కోసం ప్రాణాలు అర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ కుటుంబం నుంచి వచ్చిన కాంగ్రెస్ అక్క నేత రాహుల్ గాంధీ హత్యకు బిజెపి కుట్ర పన్నుతోందని, ఇందుకు బిజెపి పార్టీ నేత తన్విందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు నిదర్శనమని పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శంకరపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్- వరంగల్ జాతీయ రహదారిపై నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు. బిజెపి నేత వివాదాస్పద వ్యాఖ్యలు చేసినప్పటికీ ప్రధానమంత్రి మోడీ కానీ హెూం శాఖ మంత్రి అమిత్ షా గాని ఈ విషయంలో కనీసం స్పందించకపోవడానికి ఖండిస్తూ.. నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని బీజేపీ కేవలం అధికార కాంక్షతో ప్రజలను కులాలు, మతాలు ప్రాంతాలవారిగా విడగొడుతూ విచ్ఛిన్నకర శక్తిగా మారిందని విమర్శించారు. ముఖ్యంగా గత పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టినప్పటికీ ప్రధాని మోడీకి పూర్తిస్థాయిలో మెజార్టీ ఇవ్వలేదని అయినప్పటికీ పద్ధతి మార్చుకోకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ విమర్శించే ప్రతిపక్ష పార్టీ నేతలపై ఈడి సిబిఐ వంటి సంస్థలతో దాడులు చేస్తూ అణగతొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను ఎవరు ఏమీ చేయలేరని సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఆ పార్టీ ఉంటుందని అన్నారు. ప్రధానమంత్రి పదవి అంది వచ్చినప్పటికీ తృణప్రాయంగా వదిలిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను విమర్శించే నైతిక హక్కు ఎవరికి లేదని ఆక్షేపించారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై చీకటి ఒప్పందాలతో ముందుకెళ్తూ కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని, వారి కలలు కల్లలుగానే నిలిచిపోక తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మత్స్య గిరిజన స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ నాంపల్లి తిరుపతి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,పల్లె పాపిరెడ్డి, దేవునూరి కిష్టయ్య,గరిగె ప్రభాకర్,మహమ్మద్ షారుక్, షేక్ అమీర్, రాజేశం, ఎండి కాజా, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజేపి నేతల వ్యాఖ్యల పై బగ్గుమన్న కాంగ్రెస్



**గంభీరావుపేటసెప్టెంబర్ 18 మన వార్త ప్రతినిధి** రాజేశ్వరరావు నగర్ కామారెడ్డి టు సిరిసిల్ల ప్రధాన రహదారి లో ఈరోజు బిజెపి అగ్ర నేతలు తన్వెందర్ సింగ్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ పర్శరాములు మండల నాయకులు పిట్ల వెంకటి అద్వార్యంలో నిర్వహించారు, ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిన్నటి రోజున బిజెపి పార్టీకి చెందినటువంటి అగ్రనేతలు మా నాయకుడు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు దానికి నిరసనగా ఈరోజు ఈ దహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఖబర్దార్ బిజెపి నాయకుల్లారా మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు ఉపయోగిస్తే ఊరుకునే పరిస్థితి లేదు. ఎక్కడికక్కడ బిజెపి వారిని అడ్డుకుంటాం మీరు చేసిన అభివృద్ధి శూన్యం మీ అహంకార ధోరణిలను ప్రజలు గమనిస్తున్నారు రానున్న రోజుల్లో ప్రజలే బిజెపి పార్టీకి గోరి కొడతారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేయడం జరుగుతుంది మీకు దమ్ము ధైర్యం ఈ దేశ ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రజల కు ఉపయోగపడే పనులపై దృష్టి పెట్టాలని, ఘాటుగా వ్యాఖ్యానించారు, ఇట్టి కార్యక్రమంలో వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోన్ల సత్తయ్య, పోతు దేవయ్య, గంగన్న, సత్యాన్ని, వీరకుప్పల రవి, సతీష్ నాయక్, రమేష్ నాయక్, మహేష్ నాయక్, మరియు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# చేత్త సేకరణలో జమ్మికుంట మున్సిపాలిటీ పేరు సాధించాలి..




**-తడి, పొడి చెత్తపై అవగాహన..**
**-కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 18( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు, వార్డ్ ప్రజలకు తడి, పొడి చెత్తపై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, వార్డ్ కౌన్సిలర్ రావికంటి రాజులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలోని ప్రజలు, సంఘ సభ్యులు చెత్తను వేరుచేయాలని తడి తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 17 చెత్త సేకరణ వాహనాలు వార్డులలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఇంటి పన్ను వసూళ్ళలో జమ్మికుంట 5వ ర్యాంక్ సాధించిందని, రానున్న రోజుల్లో చెత్త సేకరణలో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ మంచి ర్యాంక్ సాధించాలని సంఘ సభ్యులను, వార్డ్ ప్రజలను కోరారు. కూరగాయలు, కిరాణ సామాన్లు కునేందుకు వెళ్ళేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాకుండా జ్యూట్ బాగ్స్ ఉపయోగించాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటికప్పుడు నీరును పారబోయలన్నారు. లేనియెడల దోమలు వ్యాప్తి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సీఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు అబేధభాను, మల్లీశ్వరి, రజితలతో పలువురు సంఘ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**హుజురాబాద్,సెప్టెంబర్ 18( మన వార్త ప్రతినిధి):** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమం ద్వారా 500 రూపాయలకే ఎల్పిజి సిలిండర్ ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందని, ఈ పథకం యొక్క లక్ష్యం మహిళా సాధికారత అని, ఎన్నికల్లో ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకున్నదని 30వ వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ పథకానికి అర్హురాలైన లబ్ధిదారులు కోల్ల మమతకు, ఎదురు గట్ల మౌనిక కు బుధవారం ప్రొసీడింగును అందజేశారు. కాగా ఈ పథకం ద్వారా నగదును వారి ఖాతాకి జమ చేయబడుతుందని, ఈ విషయానికి సంబంధించి జాప్యం జరిగితే 1967 లేదా 180042500333 కి సంప్రదించాలని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రావుల రమేష్, మున్సిపల్ అధికారులు జడల శ్రావణ్ కుమార్, దాకూరి రాము, తాళ్లపల్లి ఆశిష్, ఎండి. వలీ పాషా, ఎస్. రవీందర్, 30 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి




**హసన్ పర్తి సెప్టెంబర్ 18(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ మాజీ అధ్యక్షులు,సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం భీమారంలోని శివాని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సస్మరణ సభ నిర్వహించారు. అనంతరం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఏచూరి జీవితం విద్యార్థి దశ నుండి మొదలైంది అన్నారు.తన చిన్న వయసులోనే ఎన్నో విద్యార్థి ఉద్యమాలు చేసి దేశంలో విద్యార్థి దశలో ఉన్నప్పుడే గొప్ప పేరు తెచ్చుకున్నారన్నారు ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో చదివి గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. విద్యార్థి ఉద్యమాల అనంతరం సిపిఎం పార్టీలోకి రావడం జరిగిందన్నారు. తన జీవితాన్ని మొత్తం సిపిఎం పార్టీకి ప్రజాసేవకే అంకితం చేశారన్నారు.ఇలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.వారు మరణించిన వారి ఆశయాలు ఈ భారత దేశంలో ఇంకా బ్రతికే ఉ న్నాయన్నారు.వారు చేసిన త్యాగాలు చాలా గొప్పవి అని కొనియాడారు నేటితరం విద్యార్థులు యువకులు వారి యొక్క ఆశయాల కోసం వారు కోరుకున్న ప్రజాస్వామ్యం కోసం విద్యార్థుల పేద ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్,మంద శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, సాయి, సందీప్,వినయ్, రాజ్ కుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ గౌడ్ ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి సెప్టెంబర్ 18(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వరంగల్ పర్యటన సందర్భంగా ఆయనను హసన్ పర్తి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి,గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నెమ్మాని శేఖర్ రావు, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెలపల్లి తిరుపతి,అనంతసాగర్ మాజీ ఉప సర్పంచ్ బండ చంటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిరాలు లేకుంటే సమాజమే నిర్వీర్యయం..




**-ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు నిధులిస్తారా...**
**-భారతీయ సంస్కృతికి నిలయమైన శిశు మందిర్ లకు పైసలెందుకు ఇవ్వరు...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 18( మన వార్త ప్రతినిధి):** ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తుండటం శోచనీయమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మికుంటలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాక్ ను బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురపుల్లతో సైతం ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పోషిస్తూ దేశ భద్రతకు ముప్పుగా పరిణమించిన మదర్సాలకు ప్రభుత్వాలు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.అదే సమయంలో భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతిని పెంపొందిస్తూ విద్యను అభ్యసిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలకు ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వడం లేదు అని ప్రశ్నించారు. సరస్వతి శిశుమందిర్ గొప్పతనంతోపాటు శిశు మందిర్ కు, కార్పొరేట్ స్కూళ్లకు మధ్య ఉన్న తేడాను వివరించారు. దీంతోపాటు కార్పొరేట్ యుగంలో, విదేశీ విచ్చలవిడి సంస్కృతి కొనసాగుతున్న ఈరోజుల్లో కూడా అన్నింటినీ అధిగమిస్తూ శిశు మందిర్ నిలబడి ఎదుగుతున్నందుకు అభినందించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, కార్పొరేట్ శక్తులు.ఆ శాఖకు విద్యా మంత్రి కూడా లేకపోవడం శోచనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట తాసిల్దార్ రమేష్ శ్రీ సరస్వతి శిశు మందిర్ జిల్లా కార్యదర్శి తేలే రాజమౌళి, డాక్టర్ చి టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల రాజయ్య, చిదురాల భాస్కర్, చిన్నపరెడ్డి, నాతాడి మంజుల, ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్ ,శీలం శ్రీనివాస్, డాక్టర్ పచ్చిగా శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ కనబోయిన తిరుపతి, కట్టంగూరు దేవేందర్ రెడ్డి, డాక్టర్ వేముల రఘుపతి రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పుప్పాల రఘు, ఎర్రబెల్లి సంపత్ రావు,జీడి మల్లేష్, పొనగంటి రవి, ప్రధాన ఆచార్యులు సుధాకర్ రావు పాల్గొన్నారు.

# రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నరేందుల ప్రసాద్..



**హుజురాబాద్,సెప్టెంబర్ 18( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నరేందుల ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల్లో ప్రసాద్ ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు అందించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పనిచేసే జర్నలిస్టులందరికీ అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం అదేవిధంగా హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు జాతీయ కార్యదర్శి ఆనందం, జిల్లా కార్యదర్శి బాపురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ నుండి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ప్రసాద్ ఎన్నిక కావడం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

# మార్కెట్ మాజి చైర్మన్ సమ్మి రెడ్డి కుటుంబాన్ని పరామర్శ



**జమ్మికుంట, సెప్టెంబర్ 18( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సమ్మి రెడ్డి కుటుంబాన్ని టి పీ సీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమ్మి రెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తు%శీ%దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బసవరాజు సారయ్య విధుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్,అరేపల్లి మోహన్, పత్తి కృష్ణా రెడ్డి,జమ్మికుంట పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పూదరి శివ-రేణుకా,సాయిని రవి,మల్లయ్య, సరంగా పాని,శ్రీను,సలీం, సదయ్య రవీందర్,పలువురు కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ మీద ఈగ వాలినా సహించేది లేదు..



**-రాహుల్ గాంధీని తీవ్రవాదిగా చిత్రీకరించడం హేయనీయం...**
**-బిజెపి నాయకులు గాడ్సే విధానాలను అలంబిస్తున్నారు..**

**హుజురాబాద్,సెప్టెంబర్ 18( మన వార్త ప్రతినిధి):** లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై ఈగ వాలిన ఊరుకోమని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. బిజెపి పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ ని తీవ్రవాదిగా చిత్రీకరిస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. హుజురాబాద్ లో కూడా రాహుల్ గాంధీ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు పెట్టాలని నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ కు సూచించారు. గాంధీ కుటుంబంలో పుట్టిన వ్యక్తి రాహుల్ గాంధీ,నెహ్రూ వేసిన బాటలో నేడు దేశం అభివృద్ధిలో ముందుకు పోతుందని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా మంచి ఆదరణ వచ్చింది అని బీజేపీకి అక్కసు. ఉందన్నారు. తీవ్రవాద చేతుల్లో కుటుంబాన్ని కోల్పోయిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రధాని ఏందుకు స్పందించడం లేదు.గాడ్సే విధానాన్ని మోడీ పాటిస్తున్నారని అన్నారు. బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. రాహుల్ గాంధీ మీద ఈగ వాలిన ఊరుకునేది లేదు.మతాన్ని అడ్డుపెట్టుకొని మోడీ ప్రధాని అయ్యారని అన్నారు. యావత్ భారతదేశం ఇప్పుడు రాహుల్ గాంధీ వైపు చూస్తుందని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ దేశం లో అధికారంలోకి వస్తుందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపికి 100 సీట్లు కూడా రావని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, మండల అధ్యక్షురాలు లంక దాసరి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.